కర్నూలు | నంద్యాల
వార్త
24 డిసెంబర్ 2025 బుధవారం పేజీలు 4

# వసతి గృహం నిర్వహణ పట్ల.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన.. జిల్లా కలెక్టర్

: వార్డెన్ గోపాల్, వాచ్మెన్ రామయ్య ల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి
: అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ కు షో కాజ్ నోటీస్ జారీ



**కోసిగి , డిసెంబర్ 23 ప్రభాతవార్త :**
వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహం నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. వసతి గృహంలో సక్రమంగా భోజనం అందించినందుకు వార్డెన్ గోపాల్, విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిసున్నందుకు వాచ్మెన్ రామయ్యల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ సక్రమంగా చేయని అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ కు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు .మంగళవారం కోసిగి మండల కేంద్రంలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహ సముదాయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా పిల్లలతో మాట్లాడుతూ భోజనం ఏ విధంగా ఉంటోంది, మెనూ ప్రకారం రోజు ఏ భోజనం అందిస్తున్నారో తెలుసా అని పిల్లలను ఆరా తీశారు..మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, చికెన్ తక్కువ పరిమాణం లో ఇస్తున్నారని, అరటిపండు ఇవ్వడం లేదని,

• వివరాలు 2లో

## తిప్పనూరు హంద్రీ నదిలో
# అక్రమ..ఇసుక దోపిడి..!

- చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రతి రోజు అర్ధరాత్రి 40 నుంచి 50 ట్రాక్టర్ల ఇసుక తరలింపు
- భూగర్భజలాలు అడుగంటుతాయని గ్రామస్థుల ఆందోళన






**గోనెగండ్ల,డిసెంబరు,23,ప్రభాతవార్త**
తిప్పనూరు హంద్రీ నది నుంచి ప్రతి రోజు అర్ధరాత్రి 12 గంటల నుంచి అక్రమంగా ఇసుక దోపిడి యధేచ్చగా సాగుతుంది.రాత్రి అయితే చాలు ఇక హంద్రీ నదిలోకి ట్రాక్టర్లు వరసగా వెలుతాయి.ఇక అర్ధరాత్రి ఆయిందంటే చాలు ఇసుకను లోడ్ చేసుకొని తమ గమ్యనికి భయలు దేరుతాయి.అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేసే నాధుడే లేడాయని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.అధికారులు అనుమతులు లేకుండా కొందరు రాజకీయ పలుకుబడితో తమ ఇష్టాను సారంగా ఇసుకను దోపిడి చేసి అమ్మకాలు జరుపుతూ ధనార్జణ చేసుకుంటు న్నారు. తిప్పనూరు హంద్రీ నది నుంచి వర్కూరు, వేముగోడు, తిప్పనూరు, కోడుమూరు, పులకుర్తి,పుట్టపాశం గ్రామాలకు ఇసుకను తరలిస్తారు.అలాగే అవసరంను బట్టి ఎమ్మిగనూరు మండలంలోని కొన్ని గ్రామాలకు ఇసుకను అమ్ముతున్నారు.గృహాలు నిర్మించుకునే పేదలకు ఇసుక అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో కూటమీ ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశ పెట్టింది.దీన్ని ఆసరగా తీసుకొని కొందరు అక్రమార్కులు హంద్రీనదిని తోడుస్తున్నారు.హంద్రీలో ఎక్కడ పడితే అక్కడ ఇసుకను తోడిన గుంతలు ట్రాక్టర్‌జాడలే కనిపిస్తాయి.ఒక ట్రిప్పు ఇసుక ట్రాక్టర్ రూ.4000 నుంచి రూ.5000వరకు అమ్మకాలు జరుపుతున్నారు.దూరంను బట్టి మరింత రేటు పెంచుతున్నట్లు తెలుస్తుంది.

• వివరాలు 2లో

# బువ్వ పెట్టే రైతన్నకు.. బురదనే..!

- కష్టాల కడలిలో సాగని సాగు,,,!
- రైతే రాజు దేశానికి వెన్నెముక రైతు అని ప్రసంగాల్లో ఊదరగొట్టే రాజకీయ నేతలు
- ఎన్నికల తర్వాత రైతుల శ్రేయస్సును పట్టించుకోవడంలేదని వాపోతున్న రైతులు



ఆదోని విద్య ప్రభాతవార్త :



**ఆదోని విద్యడిసెంబర్ 21 ప్రభాతవార్త :**
నానాటికి వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కురుకుపోతుంది ఎరువులు పురుగుమందులు వ్యవసాయంపై పెట్టుబడి తదితరాలు రెట్టింపు అవుతున్న రైతుకు మాత్రం గిట్టుబాటు ధరలు మామిడి దూరంలోనే ఉన్నాయి. వీటికి తోడు అతివృష్టి అనావృష్టి అన్నదాతను కృంగదీస్తు న్నాయి అష్ట కష్టాలు పడి పండించిన పంటను మార్కెటింగ్ చేసుకుందామన్న నానా అవస్థలు పడాల్సి వస్తుంది దీంతో రైతులు దళారుల చేతిలో పండించిన పంటను పెట్టి గుడ్లప్పగించి చూడడం రైతువంతయింది.. ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారిలో ఎలాంటి అభివృద్ధి లేక దరిద్రం అనుభవిస్తున్నారు ఇంత పెద్ద రంగమైన వ్యవసాయ రంగం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి నానాటికి రైతుల పాలిట శాపంగా మారుతుంది ఆదోని డివిజన్లో ఎక్కువ శాతం నల్ల రేగటి నెలలు ఉన్నాయి ఇక్కడ ప్రధానంగా పత్తి మిరప వరి ఉల్లి లాంటి వాణిజ్య పంటలను పండిస్తున్నారు కొంతవరకు ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గం తుంగభద్ర నది మరియు ఎల్ఎల్సీ ద్వారా నీటి వసతి ఉన్న దాదాపు 80శాతం భూములకు వర్షాధారమే దిక్కు ఎర్ర నేలలు ఉన్న ప్రాంతంలో కొద్ది మొత్తంలో బోర్ల ద్వారా ఇక్కడ ప్రజలు వ్యవసాయం చేస్తున్నాడు వ్యవసాయ రంగంలో వస్తున్న అనేక మార్పులను ఈ ప్రాంత రైతుల కు అందడం లేదని చెప్పవచ్చు అలాగే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ద్వారా యాంత్రికరణ పరికరాలను కొద్దిమంది పలుకుబడి కలిగిన వాళ్ల వద్దకు చేరుతాయి ఆదోని డివిజన్ పరిధిలోని ప్రధాన పంటగా పత్తి వేరుశనగ పంటలను అమ్ముకోవడానికి ఆదోని ఎమ్మిగనూరు మార్కెట్లో ఉన్న అవి పేరుకు మాత్రమే జాతీయ వ్యవసాయ మార్కెట్ ఈ మార్కెట్లో రైతులకు మద్దతు ధర లభించాలంటే ఇక్కడకు రైతులు తెచ్చిన సరుకు అనే కొరియర్లు పెట్టి గిట్టుబాటు ధరకు దూరం చేస్తున్నారని విమర్శివుంది దీంతో రైతు ప్రైవేట్ వ్యాపారులను అసహ్యించి తమ పంటను వారికి అప్పగించి వచ్చిన ధరలోనే చాలా భాగం నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు ఈసారి కురిసిన భారీ వర్షాలకు పంటలు ముఖ్యంగా వరి పంట సగానికి పైగా దిగుబడిలో నష్టపోవాల్సి వచ్చిందని వరి రైతు ఆవేదన చెందుతున్నాడు మరో వాణిజ్య పంట అయిన ఉల్లి రైతు కష్టాలు అన్ని ఇన్ని కావు పొలాల నుండి ఉల్లితీతకు..

• వివరాలు 2లో

## రైలు ఢీకొని..
# చిరుతపులి మృతి

- చిరుత పులి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్న ఫారెస్టు అధికారులు



**ఆదోనిలీగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త;**
ఈనెల 22వ తేదీన రాత్రి గుర్తు తెలియని రైలు చిరుత పులిని ఢీకొట్టడంతో కుప్పగల్ రైల్వే స్టేషన్ సమీపంలో మృతిచెందిందని ఆదోని రైల్వే పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శివరామయ్య మంగళవారం తెలిపారు. రైలు ఢీకొన్న ధాటికి చిరుతపులి రెండు ముక్కలై మృతిచెందింది. రైల్వే పోలీసులు చిరుతపులి కళేబరాన్ని ఫారెస్టు అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

# నేర నివారణే ప్రథమ లక్ష్యం

: రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా
: కేసుల ఛేధన, రికవరీల శాతం పెంచాలి
: నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంతి పాటిల్



**కర్నూలు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని, ఏపీ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలో రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి లోకేషన్లను జియో ట్యాగింగ్ చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దొంగతనాలు, ప్రాపర్టీ కేసులను వేగంగా ఛేధించి రికవరీల శాతాన్ని గణనీయంగా పెంచాలని సూచించారు. సంవత్సరాంతం దృష్ట్యా రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. జనవరి నుంచి ప్రతి రౌడీషీట్, సస్పెక్ట్ షీట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఫోటోలు, ఆధార్, బ్యాంకు వివరాలు, ఫోన్ నంబర్లు, లోకేషన్ల జియో ట్యాగింగ్ సహా సిసిటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. 2015 నుంచి 2025 వరకు ఎలాంటి కేసులు లేకుండా మంచి నడవడికతో ఉన్న రౌడీషీటర్లను సమీక్షించి, అర్హులైన వారిని రౌడీషీట్ల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి జిగ్‌జాగ్ డ్రమ్స్, స్పీడ్ బ్రేకర్లు, బ్లింకర్లు ఏర్పాటు చేయించాలని సూచించారు. పెండింగ్ కేసులను తగ్గిస్తూ, ప్రాపర్టీ మరియు దొంగతల కేసులను సమర్థవంతంగా ఛేధించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రొబేషనరీ ఎస్సైలు మరింత చురుకుగా పనిచేయాలని, కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసులు త్వరగా ట్రయల్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఉలిందకొండ పరిధిలో ఏటీఎం చోరీ ప్రయత్నం కేసులో డీజీపీ నుంచి ఎబిసిడి అవార్డు పొందిన పోలీసులను, అలాగే గత నెలలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# ఇంటింటికి వెళ్లి.. చెత్తను సేకరించండి

- హౌసింగ్ లే ఔట్‌లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి : జిల్లా కలెక్టర్



**మంత్రాలయం, డిసెంబరు 23, ప్రభాతవార్త;**
గ్రామాల్లో తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రమైన మంత్రాలయంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రామచంద్ర నగర్ కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి, విద్యుత్ దీపాల సదుపాయాలపై కాలనీవాసులతో ఆరా తీశరు. అనంతరం హౌసింగ్ లే ఔట్‌ను పరిశీలించి, లబ్ధిదారులతో కలెక్టర్ సంభాషిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామచంద్రనగర్ కాలనీవాసులతో మాట్లాడుతూ ఇంటింటికి వచ్చి చెత్త సేకరిస్తు న్నారా, తాగునీటి సరఫరా ఎలా ఉంది, వీధి దీపాలు ఉన్నాయా అని కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.

**- పాజిటివ్‌పర్సెప్షన్‌లో హౌసింగ్ అంశంపై ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాలి**

హౌసింగ్ అంశంపై ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్లను, ఎంపీడీఓను, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రిజిస్టర్ లు మెయింటైన్ చేసి ఏ దశలో ఎంత డబ్బు జమ అయ్యింది, సిమెంట్‌కి ఎంత, స్టీల్‌కి ఎంత డబ్బు జమ అయ్యింది అనే వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత లబ్ధిదారులతో సంతకం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెర్ నిర్వహిస్తున్న రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశలించి, నమోదు అంశంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ ఆఫీసర్, డీపీఓ భాస్కర్, ఆదోని ఆర్డీఓ కార్యాలయ పరిపాల నాధికారి వసుంధరదేవి, మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

**- పదిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి**

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణ సాధించేలా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సిరి సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ ఆఫీసర్, డీపీఓ భాస్కర్, ఆదోని ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి వసుంధరదేవి, మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ నూర్జహాన్‌ఎంఈఓలు

# జిల్లాను పర్యాటక హబ్‌గా.. అబివృద్ధి చేయాలి



**నంద్యాల,డిశంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:**
నంద్యాల జిల్లాలో పర్యాటక రంగాన్ని అబివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా అబివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులను అదేశించారు. మంగలవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లాలో వివిద పర్యాటక ప్రదేశాల అబివృద్ధికి తీసుకోవాలసిన చర్యలపై జిల్లా పర్యాటక అబివృద్ధి మండలి సమావేషము నిర్వహించారు.ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ పర్యాటక రంగం అబివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంద న్నారు. జిల్లాలో ఎక్కడా లేని విదముగా 24 పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటిని అబివృద్ధి చేయడము ద్వారా ఉపాది అవకాశాలు మెరుగుపడతాయన్నారు. జిల్లాలో చాలెంజ్ బేస్ డేస్టినేషన్ కింద అహోబిలములో రూ 25కోట్లతో జరుగుతున్న అబివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాలు వాటి యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులు పూర్తి అవగాహణ కలిగి ఉండాలన్నారు. సెలవు దినాలల్లో విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను సందర్శించే విదముగా చర్యలు తీసుకోవాలని డిఈఓకు సూచించారు.పర్యాటక ప్రాంతాలను సందర్శించడము వల్ల అనందములో పాటు విజ్ఞానాన్ని కూడా పొందవచ్చునన్నారు. అహోబిలము,శ్రీశైలము,మహానంది బెలుం కెవ్స్ లలో జరుగుతున్న అబివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అక్కడ నీటి వసతికి ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే సిసి కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశా లను పరిశుభ్రంగా ఉంచి యాత్రికులకు అహ్లాదకరమైన వాతావరణము కల్పించాల న్నారు.

# జలం.. ఒడిసి పడితే.. పదిలం..!

- తుంగభద్ర నీళ్లు సముద్రం పాలు
- సమాంతర కాలువ ఏర్పాటుతో సస్యశ్యామలం



**జలం అవనికి బలం. ప్రాణకోటికి జీవనాధారం. పంట పొలాలకు ప్రాణాధారం. ఇంతటి విలువైన జలానికి ఎక్కడికక్కడ విడుదల చేస్తేనే కరువు ప్రాంతాలకు ప్రయోజనకరం. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించకపోవడం వందలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోతున్నాయి. వివరాల్లోకి వెళితే...**

హాలహర్వి, డిసెంబరు 23, ప్రభాతవార్త;
ఆంధ్ర, కర్ణాటక, రెండు రాష్ట్రాలకు జీవనాడిగా చెప్పుకునే తుంగభద్ర జలాశయం ఏటా ఉగ్రరూపం దాల్చుతోంది. అంచనాలకు మించి వరదనీరు వచ్చి చేరుతోంది. అదే స్థాయిలో నీరు వృథా అవుతూనే ఉన్నాయి. ఎప్పటి నుంచో కార్యాచరణలో ఉండే సమాంతర కాలువను నిర్మిస్తే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుంది. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అపార సాగునీటి వనరులు ఉన్నాయి. వృథా జలాలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి. తుంగభద్ర జలాశయం నుంచి ఏటా వందల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోతున్నాయి. దీనిని నివారించే దిశగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. పలువురు అప్పట్లో కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఒక్కసారి కూడా సాగునీటి ప్రాజెక్టుల విషయాన్ని తీసుకురాలేదు. దీంతో ఆశయం నెరవేరక వెక్కిరిస్తోంది.

**- ఈ ఏడాది డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో...**

ఈ ఏడాది తుంగభద్ర జలాశయానికి భారీగా ఇన్ ఫ్లో వచ్చి చేరింది. జూన్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు తుంగభద్ర జలాశయంలోకి 420.691 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. 373.137 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో కొనసాగింది. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో తాగునీటి, సాగునీటి కోసం తుంగభద్ర బోర్డు 168 టీఎంసీల లెక్కించి వాటిని ఆంధ్రలోని ఎల్ఎల్సీ, హెచ్ఎల్సీ కాలువలకు 152.689 టీఎంసీలు. అలాగే కర్ణాటకలోని ఎల్ఎల్సీ, హెచ్ఎల్సీ కాలువలకు 110.143 టీఎంసీలు, తెలంగాణకు 5.159 టీఎంసీలు కేటాయించింది. ఇప్పటికే కెనాళ్ల ద్వారా 116.91 టీఎంసీల నీరు వినియోగించారు. ఈ లెక్కన గేట్ల ద్వారా 257.46 టీఎంసీల నీరు దిగువన మళ్లీ సముద్రంలో కలిసి పోయి వినియోగం కంటే రెట్టింపు జలాలు వృథా అయ్యాయి. ప్రతిఏటా ఈ విధంగా నీరు వృథా అవుతున్నా పాలకుల్లో చలనం కనిపించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# ఎలాంటి కబ్జా జరగలేదు..!

: సర్వే నెంబర్ 292లో ఎలాంటి కబ్జా జరగలేదు
: మాకు వారసత్వంగా కలిగిన భూమికబ్జా అనే వారిపై చర్యలు ఉంటాయి
: మా భూమిలో మేమే ఉలువల పంట వేశాంనిన్న ధర్నా చేసిన వారికి ఎలాంటి హక్కులు లేవు : కె.జనార్ధన్ ఆచారి

**కర్నూలు డిసెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిది :**
నిన్నటి రోజున జనార్ధన్ ఆచారి అయిన నాపైన కొంతమంది భూ కబ్జాదారుడని,భూకబ్జా చేశానని ఆరోపణలు చేస్తూ కలెక్టరేట్ ముందు ఉన్న గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. జనార్ధన ఆచారి భూ కబ్జా చేశారని ధర్నా చేస్తూ ఆసత్య ఆరోపణలు చేశారు.మా పూర్వీకులకు చెందినటువంటి ఈ భూమి అనేక సంవత్సరాల నుండి మా ఆధీనంలోనే ఉంది. అయితే వీరికి ఎలాంటి హక్కులు లేకుండా కలెక్టరేట్ దగ్గర ధర్నా చేయడం చూస్తుంటే నా పరువు ప్రతిష్టలను భంగం కలిగే విధంగా నా పరువును దిగజార్చే విధంగా ఆందోళన చేయడం జరిగింది.ధర్నా చేసిన వీరు ఫేక్ డాక్యుమెంటల్ తో ఆందోళన చేయడం చూస్తుంటే మమ్ములను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఉంది.మమ్ములను ఇబ్బందులు కలిగే విధంగా ఫెక్ డాక్యూమెంట్స్ పెట్టుకొని ధర్నా చేశారు. వీరు ఇప్పటికే వివిధ కోర్టులకు 12 సివిల్ కేసులు వేసి కోర్టులు వెళ్లడం జరిగింది.ఈసమస్య కోర్టులో ఉన్నటువంటి సమస్యను కోర్టు తీర్పులు రాక ముందే మమ్ములను కబ్జా కోర్లు అని చిత్రీకరించే విధంగా మీరు ఆందోళన చేశారు. మా పూర్వీకుల నుండి సంక్రమించిన ఆస్తిని కాజేయలనే..

• వివరాలు 2లో

# పదిలో మంచి ఫలితాలను సాధించాలి

: దిశానిర్దేశం చేసిన ఎంపీడీఓ జ్యోతి



**దేవనకొండ, డిసెంబరు 23, ప్రభాతవార్త;** విద్యార్థినీలు పదిలో మంచి ఫలితాలను సాధించాలని ఎంపీడీఓ జ్యోతి సూచించారు. మంగళవారం దేవనకొండలోని కేజీబీవీ పాఠశాలను ఎంపీడీఓ సందర్శించి, బోధన నాణ్యత, ఆహారం ఎలా అందిస్తున్నారన్న విషయాలపై ఆరా తీశారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ లీడ్ యాప్‌లో మార్కులను నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిల్లలతో ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో ప్రతి పాఠశాలకు నోడల్ అధికారిగా ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈమె వెంట పంచాయతీ కార్యదర్శి రాముడు ఉన్నారు.

**– అధికారులతో ఎంపీడీఓ సమావేశం**

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ జ్యోతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరులు పెంపునకు, సాంకేతిక వ్యూహాలు, స్వామిత్వపై పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ సర్వేయర్లకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి మహమ్మద్‌రఫీ, పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎలాంటి కబ్జా జరగలేదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆలోచనలతో కొంతమంది వ్యక్తులు కలిసి మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కల్లూరు మండలం కల్లూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 292 లోని భూమి 1913కి ముందు 3.95 సెంట్ల భూమి ఇనాం భూమి అహ్మద్ ఉసేన్ ఖాద్రీ పేరున ఉంటే 1913 అహ్మద్ ఉసేన్ ఖాద్రీ ద్వారా కొనుగోలు చేసి అప్పటి జిల్లా కలెక్టర్ ద్వారా 1914లో మా పూర్వీకులు అయిన కేశ్వవాచరికి రైతువారి పట్టా తీసుకోవడం జరిగింది. అప్పటి నుండి మస్వాధీనంలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ ఉన్న ప్రస్తుతం ఉలువల పంట వేయడం జరిగింది. కొంతమంది ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి అమ్మకాలు చేయడం జరిగింది. వీరికి మాకు సంబంధించిన పొలంలో ఏలాంటి హక్కులు లేకున్నా మేము ప్లాట్లు కొనుగోలు చేశామని చెబుతూ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడం చూస్తుంటే మమ్ములను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నిన్నటి రోజున ధర్నా చేసిన వ్యక్తులు హైకోర్టు, జిల్లా కోర్టులో కేసులు నడుస్తున్న వాటిని పట్టించుకోకుండా ధర్నా చేసిన వ్యక్తులపై నా పరువుకు నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నిన్నటి రోజున ఎవరైతే ధర్నా చేశారో వారు సయ్యద్ హుస్సేన్ సాహెబ్ అనే వ్యక్తి వారసుల ద్వారా కొనుగోలు చేసారని కానీ వారికి మాకు సంబంధించిన భూమిలో ఎలాంటి హక్కులు లేవని జనార్ధన ఆచారి తెలిపారు.

## బువ్వ పెట్టే రైతన్నకు.. బురదనే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సరిపడే ధరలు కూడా ఉల్లి పంటకు రావడంలేదని కేవలం క్వింటాలకు ఆరు 700 మాత్రమే మార్కెట్లో ధర పలికి తమను ఉల్లి నట్టేట ఉంచిందని ప్రభుత్వం ఉల్లి ధరలు నియంత్రించడంలో రైతుకు గిట్టుబాటు ధరను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఉల్లి రైతు ఆక్రోశం వెళ్లగెక్కాడు ఈ సీజన్లో పత్తి పంటను కొనడానికి సిసిఐ రంగంలో దిగిన వారు పెట్టే అనేక నిబంధనలో ఉన్న రైతులకు సరైన గిట్టుబాటు ధరను కల్పించడంలో తీసే అధికారులు విఫలమయ్యారని పలువురు రైతులు తెలిపారు మిరప రైతు కష్టాలు మరో విధంగా ఉన్నాయి ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల వల్ల మిరప పంటకు సీడపీడల బెడద అధికమై వేలకు వేలు పురుగుమందులు కొని వాడిన ఫలితం శూన్యం అధిక శాతం నకిలీ పురుగుమందులను వ్యాపారులు తమకు అంటగట్టారని వాపోతున్నారు వీటి నకిలీ మందులను నియంత్రించాల్సిన వ్యవసాయ అధికారులు మాత్రం తమకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమని రైతన్నలు వాపోతున్నారు ఆలూరు నియోజకవర్గం లో అధిక భాగం పప్పు సెనగ కంది వాము వంటి పంటలను పండిస్తున్న వాటికి వేరు కుళ్ళు రావడంతో పంటను పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు తాము పెట్టుబడే పెట్టుబడులకు ధరలకు పొంతన లేకపోవడంతో వ్యవసాయం అంటేనే భయపడాల్సిన పరిస్థితి ఉందని తాము ఆరుగలాలపాటు కష్టపడి పండించిన పంటకు పంటకు పెట్టిన పెట్టుబడి తిరిగి రాక వ్యవసాయం వదలకోలేక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పరిస్థితులను ఇలాగే కొనసాగిస్తే తాము ఇక వ్యవసాయాన్ని వదులుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరిస్తున్నారు

## వసతి గృహం నిర్వహణ పట్ల.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన.. జిల్లా కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆదివారం రోజు టిఫిన్ చాలా ఆలస్యంగా పెడతారని, బాత్రూమ్ లు శుభ్రంగా ఉండవని, లైట్, ఫ్యాన్ లు సరిగా పని చేయవని, డార్మిటరి డోర్ లు, విండో లు ఊడిపోయే స్థితిలో ఉన్నాయని, వాచ్మెన్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.. కలెక్టర్ డార్మిటరీ ని పరిశీలిస్తూ లైట్, ఫ్యాన్ లు సరిగా పని చేయడం లేదని గమనించారు. అలాగే డార్మిటరి డోర్ లు, విండో లు ఊడిపోయే స్థితిలో ఉన్నట్లు, టాయిలెట్ లు అశుభ్రంగా, దుర్వాసన వస్తున్నట్లు గమనించి, బీసీ సంక్షేమ శాఖ అధికారి తో ఫోన్ లో మాట్లాడి, రేపు వచ్చి వాటిని వెరిఫై చేసి వారం రోజుల్లో మరమ్మతులు చేయించి తనకు ఫోటో లను పంపించాలని కలెక్టర్ బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు ఎందుకు భోజనం అందించడం లేదని, ఇదే స్థానంలో మీ పిల్లలు ఉంటే ఇదే విధంగా చేస్తారా? పిల్లలకి ఇచ్చే పాలలో నీటిని అధికంగా కలిపి ఇస్తారా, చికెన్ కొంచెమే పెట్టడం ఏంటని, అరటిపండు ఎందుకు ఇవ్వడం లేదని కలెక్టర్ వంట సిబ్బంది పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత వంట సిబ్బందిని వెంటనే మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫోన్ ద్వారా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు... నిర్లక్ష్యానికి బాధ్యులైన వార్డెన్ గోపాల్ ను రీప్లేస్ చేసి అతని మీద కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని, పిల్లలతో దురుసుగా ప్రవర్తిసున్న వాచ్ మెన్ రామయ్య ను టెర్మినేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదే విధంగా పర్యవేక్షణలో విఫలమైన అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారికి షో కాజ్ నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ మొబైల్ ఫోన్ ద్వారా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. వసతి గృహం వెనుక వైపు డ్రైనేజ్ వాటర్ నిల్వ ఉందని, వెంటనే క్లీన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం సహించబోమని, విద్యార్థుల భద్రత, సంక్షేమం పట్ల అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. లేని యెడల సంబంధిత అధికారులు కఠినమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీపీఓ భాస్కర్, కోసిగి తహసిల్దార్ వేణుగోపాల్ స్వామి, ఎంపిడిఓ మహబూబ్ బాషా పాల్గొన్నారు..

## తిప్పనూరు హంద్రీ నదిలో అక్రమ..ఇసుక దోపిడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎమ్మిగనూరు, గోనెగండ్ల ప్రాంతాలకు అక్రమార్కులు యదేచ్చగా ఇసుకను తరలిస్తు సోమ్ముచేసుకుంటున్నారు. ఇసుక వ్యాపారులు రోజుకు 40 నుంచి 50 ట్రాక్టర్ మేర ఇసుక తరలిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే చోటా మోటా నాయకుల చేతివాటానికి అడ్డులేకుండా పోయింది. **– భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉంది :** ఈ విధంగా హంద్రీ నదిలోని ఇసుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటి పోయి వచ్చే వేసవిలో తిప్పనూరు, వీరంపల్లి, వేముగోడు గ్రామాలకు తాగునీటి సమస్య వస్తుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. హంద్రీనదిలో వేసిన బోర్ల నుంచే ఈ గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. కావున అధికారులు స్పందించి అక్రమంగా ఇసుకను తరలించే వ్యాపారం చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**– విచారణ చేస్తాం :** చిరంజీవి, ఇన్‌చార్జి సీఐ గోనెగండ్ల.

తిప్పనూరు హంద్రీ నది నుంచి అక్రమంగా ఇసుకను తరలించే విషయంపై విచారణ చేస్తాము. విచారణ చేసి అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కేసులు నమోదు చేస్తాము.

## ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు

– చదువుతో పాటు ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల శ్రీమహంకాళి హనుమాన్ వ్యాయామ చరఖ్ నిర్వహించిన క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిఫ్ కైవసం చేసుకున్నారని శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ పేర్కొన్నారు. క్రాంతినగర్ శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఈనెల 19,20,21 తేదిల్లో నిర్వహించిన వివిధ క్రీడాపోటీల్లో అత్యంత ప్రతిభచూపి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ప్రతిభచూపిన విద్యార్థుల అభినందసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు అకడమిక్స్, కమ్యూనిటి స్కిల్స్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తామో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌కు కూడ అంతే ప్రాధాన్యత ఇస్తామనడానికి నేత తమ విద్యార్థులు సాధించిన మెడల్స్ సజీవసాక్ష్యమన్నారు. చెస్ పోటీల యందు టాప్ టెన్‌లో ఏడు మంది, షాట్‌పుట్‌లో మొదటిస్థానం సాధించారన్నారు. కబడ్డీ పోటీల యందు రన్నర్‌గా నిలిచి అన్ని పోటీల యందు బహుమతులు కైవసం చేసుకుని ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించడం తమ విద్యార్థుల ఘనత అని కొనియాడారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులైన అజయ్, మస్తాన్, జానీ, మధులను అభినందించారు. జాతీయస్థాయి ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఏర్పాటు చేసే క్రీడా మైదానాన్ని తమ పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేయిస్తానని సుధాకర్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తెలుగు గంగ ప్రధానకాల్వ మరమ్మత్తు పనులు



**చాగలమర్రి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రెండు నెలల క్రితం మెంథా తుఫాన్ కారణంతో అధికవర్షాల కారణంగా 28వ బ్లాక్ నందు తెలుగుగంగ కాల్వకు గండిపడడం జరిగింది. ఈవిషయంపై రైతులు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దృష్టికి రైతులు డిసిహెచ్ చైర్మన్ షజ్ఞాన్నరెడ్డిద ఆధ్వర్యంలో తీసుకెళ్లడం జరిగింది, ఎమ్మెల్యే తక్షణమే జిల్లా కలెక్టర్, తెలుగు గంగ అధికారులతో మాట్లాడి ఈపనులు చేయడానికి అదేశించడం జరిగింది. ఈపనులను చైర్మన్ షజ్ఞారెడ్డి, టీడీపీ నాయకులు వైవి రమణారెడ్డి, సంజీవరెడ్డి, సొసైటి చైర్మన్ ఉశేన్‌రెడ్డి ఆధ్వర్యంలోపనులు పూర్తిచేయడం జరిగింది, ఈగండి పూర్చడం వల్ల తోడేళ్లపల్లె గ్రామానికి చెందిన దాదాపు 500 ఎకరాలకు నీరు ఇవ్వడమే కాకుండా వేసవికాలంలో పశువుల కోసం మంగయ్య పాపయ్య కుంటను నింపుడానికి అవకాశం కలిగింది. పనులు పూర్తిచేసేందుకు సహకరించిన ఎమ్మెల్యేకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. డిఈ గురుమూర్తి, ఏఈ మోహన్ కృష్ణారెడ్డిలు, నాయకులు ఈ పనులు పరిశీలించారు.

## గ్రామ పంచాయితీల ఆదాయ వనరులపై శిక్షణ

**పాములపాడు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పాములపాడు ఎంపీడివో కార్యాలయం నందు గ్రామ పంచాయితీల సొంత ఆదాయ వనరులపై సాంకేతిక వ్యూహాలపై మండలంలోని వివిధ గ్రామాల విఆర్వోలకు, పంచాయితీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు, గ్రామ సర్వేయర్లకు ఎంపీడివో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయితీల్లో సొంత ఆదాయ వనరులు సమకూర్చుకోవడం సాంకేతిక వ్యూహాలపై శిక్షణ ఇచ్చారు. ప్రణాళిక బద్ధంగా గ్రామపంచాయితీలు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని శిక్షణ ఇచ్చారు. డిప్యూటి ఎంపీడివో తిరుపాలు, ఈవోఆర్డి సులోచన పాల్గొన్నారు.

## ఈనెల 26న జాతీయస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

**కొత్తపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కీ.శే.పెద్ద మాదుగుల నాగేశన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పెద్దమాదుగుల సహకారంతో జాతీయస్థాయి ఆరుపండ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సిఎం నాగేశ్వర్‌రావు, టి నాగరత్నం, స్వాములు, లక్ష్మన్నలు మంగళవారం తెలిపారు. క్రీస్మస్ సందర్భంగా ఈనెల 26 నుండి పోటీలు ప్రారంభం కానున్నట్లుతెలిపారు, పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.10 వేలు, ఐదవ బహుమతి రూ.7 వేలు, 6వ బహుమతి రూ.4 వేలు, 7వ బహుమతి రూ.3 వేలు, 8వ బహుమతిగా రూ.2 వేలు నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. అసక్తిగల వారు రూ.500లు ఎంట్రీఫీజు చెల్లించి ఫోన్‌నం.9705852592, 9703235755లకు ఫోన్‌చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## రీ సర్వేతోను భూ సమస్యల పరిష్కారం



**కొత్తపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని అయా గ్రామాల్లో నిర్వహిస్తు రీ సర్వే వల్ల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఉమా రాణి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం కొత్తపల్లె తహశీల్దార్ కార్యాలయంలో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో విఆర్వోలు, విలేజ్ సర్వేర్లకు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వచ్చేనెల జనవరి 2 నుంచి పెద్దగుమ్మడాపురం, ఎర్రమఠం, దుద్యాల గ్రామాల్లో రీ సర్వే ప్రారంభం అవుతుం దన్నారు. అందులో దుద్యాల 7,900 ఎకరాలు, ఎర్రమఠం 5,915 ఎకరాలు, పెద్ద గుమ్మడాపురంలో 4,205 ఎకరాల్లో రీసర్వే చేపడుతున్నామన్నారు. రీసర్వేకు సంబంధించి రైతులకు నోటీసులు అందించామన్నారు. కొలతల సమయంలో రైతులు పొలాల వద్ద ఉండి ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలన్నారు. రీసర్వేకు రైతులు అధికారులకు సహకరించాలనా న్నరు. రీసర్వే పక్కాగా చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు.

## స్వామిత్వ మూడవ విడత సర్వేపై శిక్షణ కార్యక్రమం




**రుద్రవరం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** స్వామిత్వ మూడవ విడత సర్వేపై మంగళవారం శిక్షణ నిర్వహించినట్లు ఎంపీడివో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సొంత ఆదాయ వనరుల పెంపుకు సాంకేతిక వ్యూహాలు అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఎంవోటిగా శిక్షణ పొందిన పంచాయితీ కార్యదర్శులు అరవిందనాయక్, షాహినూర్, ఆదినారాయణ, సర్వే అసిస్టెంట్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈశిక్షణ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శులు గ్రేడ్–1 నుండి 5 డిజిటల్ సహాయకులు, సర్వే అసిస్టెంట్‌లు, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 108లో సర్వీసుల్లో నెలకొన్న అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలి



**నంద్యాల, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** 108 సర్వీసుల్లో నెలకొన్న అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్‌కు 108 కాంట్రాక్టు అంబులెన్స్ యూనియన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వ నాయకులకు వినతిపత్రం అందజేయాలని తెలపడంతో ఈకార్యక్రమం చేపడుతున్నామన్నారు. 108 ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా ప్రతి 108 ఉద్యోగికి జీవో నం.49 ప్రకారం నెలకు రూ.4 వేల చొప్పున అదనంగా ఇవ్వాలని, భవ్య మెడికల్ సర్వీసు వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈపీఎఫ్‌వో యాజమాన్య వాటాను యాజమాన్యమే చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5 నుంచి 10 సంవత్సరాలు సర్వీసుపూర్తిచేసుకున్న ప్రతిఉద్యోగికి ఆటోమెటిక్‌గా స్లాప్ అప్‌డేషన్ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేవిధంగా కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టు అంబులెన్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఎదురుపాడులో ఉచిత వైద్యశిబిరం



**కొత్తపల్లె, డిసెంబరు 23, ప్రభాతవార్త:** నేడు కొత్తపల్లి మండల ఎదురుపాడు గ్రామంలో పేదల కోసం నిర్వహించే ఉచిత వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలని ఎదురుపాడు గ్రామ సర్పంచ్ షేక్ నాజియా పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఎదురుపాడు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరగే ఉచిత వైద్యశిబిరంల గుండె వైద్యవిభానికి చెందిన నిపుణులు డాక్టర్ అరుణ కురుకుంద కిమ్స్ హాస్పిటల్ కర్నూలు వారు గుండె పోటు వచ్చే అవకాశం ఉండే గుండెజబ్బులకు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టుల ద్వారా ముందుగానే గుర్తించి సరైన సూచనలు సలహాలు గుండెవ్యాధుల నిపుణులచే ఇవ్వడం ప్రత్యేకమైన చికిత్సను అందిస్తారన్నారు. గుండె జబ్బుతో బాధపడేవారు మండల పరిధిలోని అన్నిగ్రామాల వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## హిందుత్వాన్ని కాపాడుకుందాం

**పత్తికొండ రూరల్ డిసెంబర్ 23, ప్రభాతవార్త:** .హిందువులంతా కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి ఉండి ఐక్యతను చాటాలని హిందూ సమ్మేళన సభ అధ్యక్షుడు రామసుబ్బయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం పత్తికొండ మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో హిందువుల ఐక్యత కోసం హిందూ సమ్మేళన సభ అధ్యక్షుడు రామసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ హిందుత్వానన్నీ నిర్వీర్యం చేసేందుకు అసాంఘిక శక్తులు నిర్వహించే కార్యక్రమాలను ఒక కంట కనిపెట్టి హిందుత్వాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లాలోని అచలానంద ఆశ్రమం నుండి పూజ్య స్వామి శ్రీ శ్రీ శ్రీ వీరజానంద స్వామీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ నాయకులు మనోహర్, సభ నిర్వాహకులు రామలింగయ్య విజయ్, బ్రహ్మయ్య మహిళా వక్తలు శ్రీమతి సునీత శ్రీమతి కృష్ణవేణి పాల్గొన్నారు

## మైపర్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం



**కర్నూలు విద్య, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మైపర్ కళాశాలలో ఈగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈగల్ కానిస్టేబుల్ ఎలిషా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలతో పాటు సామాజికంగా ఎదురయ్యే సమస్యలను విద్యార్థులకు వివరించారు. అలాగే ఎన్‌డిపిఎస్ చట్టం గురించి స్పష్టమైన సమాచారం అందించి డ్రగ్ విక్రయం, వినియోగం, నిల్వచేయడం తీవ్రమైన నేరమన్నారు. అనుమానస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే లోల్‌ఫ్రీ నం.1972కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సే నో టు డ్రగ్స్ అంటూ ప్రతిజ్ఞ చేసి చురుగ్గా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈగల్ ప్రతినిధులు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో-లైఫ్ చుసుకో బ్రో అనే నినాదంతో యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## జాతీయస్థాయి ఉషూ పోటీల్లో పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులు



**కర్నూలు విద్య, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఈనెల 24 నుండి 30 వరకు చత్తిష్‌ఘడ్ రాష్ట్రంలో 9వ ఫెడరేషన్ కప్ జాతీయ స్థాయి ఉషూ పోటీల్లో పాల్గొంటున్న జిల్లాకు చెందిన 6 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని మంగళవారం మౌర్యఇన్‌లో టీజీ వెంకటేష్ అఫీసు నందు అభినందన సభ ఏర్పాటు చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయి మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తు కర్నూలు జిల్లాకు జాతీయస్థాయి ఉషూ పోటీల్లో పథకాలు సాధించాలని అంతర్జాతీయ స్థాయిలో కూడ పాల్గొనాలన్నారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈపోటీలు టీ జీ వి టీ జీ బి ఉషూ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వెళ్లడం జరుగుతుందని క్రీడాకారులు ఎం యశితరెడ్డి, హెచ్ గౌతమి, పి రేవతి, ఏ కైరున్, సి చిన్మయి నికెట్, టి సాయి దామిని, సి నరేంద్ర, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల పోటీలు జరుగుతాయన్నాని మాస్టర్లు ఎం శ్రీనివాస్, కె చిరంజీవి పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి జట్టు కోచ్‌గా టి శ్రీనివాసులు పాల్గొంటున్నారని తెలిపారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**చాగలమర్రి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని సెయింట్ యాన్స్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం స్మీత ఆధ్వర్యంలో ముందస్తు క్రీస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల అవరణలో ఏర్పాటుచేసిన పశువుల పాక, ఏసు పుట్టుక తదితర చిత్రాలు అందరిని విశేషంగా అలరించాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీస్మస్ తాత వేషధారణలతో పాఠశాలలో సందడి నెలకొంది. హెచ్‌ఎం స్మీత క్రీస్మస్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం నిర్మాణానికి భూమిపూజ



**మంత్రాలయం, డిసెంబరు 23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మంత్రాలయంలోని మండల పరిషత్ పాఠశాల పక్కన రూ.30 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భవిత సెంటర్ భవన నిర్మాణానికి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, టీడీపీ యువ నాయకులు ఎన్.రాకేష్‌రెడ్డి, ఎంఈఓ రాఘన్నతో కలిసి మంగళవారం భూమిపూజ చేశారు. టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో దివ్యాంగుల కోసం భవిత సెంటర్ భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.30 లక్షలు నిధులను విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ ఇంజనీర్ రంగరాజు, సీఆర్‌పీ సిబ్బంది బంగారప్ప, భీమేష్, ఐఈఆర్‌పీ కళ్యాణి, కల్లుదేవకుంట సహకార డైరెక్టర్ మాలపల్లి లక్ష్మన్న, మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్, టీడీపీ పట్టణాధ్యక్షులు వరదరాజులు, టీడీపీ నాయకులు రాఘవేంద్ర, మంగలి మల్లికార్జున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అడవి మారెమ్మ దేవాలయంలో దొంగతనం





**గోనెగండ్ల, డిసెంబరు 23, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామ శివార్లలో ఉన్న అడవి మారెమ్మ దేవాలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చొరికి పాల్పడ్డారు. గ్రామస్థులు తెలిపిన సమాచారం మేరకు అడవి మారెమ్మ దేవాలయం గంజహళ్లి, గోనెగండ్ల గ్రామాల మధ్య ఉన్న అడవిలో దేవాలయంను భక్తులు నిర్మించారు. అయితే మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు దేవాలయం లోకి ప్రవేశించి తాళాలు పగలు గొట్టి లోపలి ప్రవేశించి హుండి కూడా పగులగొట్టారు. అందులో ఉన్న దాదాపు రూ.5వేల నగదు, అమ్మవారి విగ్రహంపై ఉన్న వెంటి కోరమాసాలు అపహరంచుకు పోయారు. మంగళవారం ఉదయం భక్తులు పూజలు నిర్వహించడానికి వెళ్లగా తాళాలు, హుండి పగలగొట్టి అందులో నగదును దొంగలించుకుపోయినట్లు గుర్తించారు. అయితే గోనెగండ్ల, గంజహళ్లి గ్రామాలకు చెందిన కొందరు పేకాట రాయళ్లు ఇక్కడికి వచ్చి ప్రతి రోజు పేకాట అడుతారని కొందరు తెలుపుతున్నారు. పోలీసులు విచారణ చేయాలని గంజహళ్లి గ్రామస్థులు కోరుతున్నారు. సీఐ చిరంజీవి ఈ విషయంపై మట్లాడుతూ దొంగతనం జరిగి విషయం తన దృష్టికి రాలేదని, విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## కెవికె లో రైతు దినోత్సవం




**బనగానపల్లె, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నందు చౌదరి చరణ్ సింగ్, మాజీ భారత ప్రధాన మంత్రి జన్మదినం పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవం కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. జి ధనలక్ష్మి, అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశం ఆహార కొరత నుండి ఆహారము విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం లో రైతు పాత్ర కిలకం అన్నారు. అయితే ప్రస్తుతం రసాయణాలపై అధికంగా అదారపడి పెట్టుబడి పెరిగి వ్యవసాయం నష్టాల్లో నడుస్తుందని. రైతులు భూసారా ఆధారిత ఎరువులు మరియు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి నికరం ఆదాయం పొందాలని సూచించారు. ముఖ్య అతిధిగా కవిత, శాస్త్రవేత్త, భూ విజ్ఞానం, ప్రాంతీయ పరిశోధన స్థానం, నంద్యాల వారు పాల్గొని నేల ఆరోగ్యం పై వివరించారు. కనీసం కుటుంబ ఆరోగ్యం కోసమైనా సేంద్రీయ వ్యవసాయ విధానాలు పాటించాలని సూచించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలు, సుస్థిర వ్యవసాయ విధానాలైన నవధాన్యాల సాగు, పంట అవశేషాలు కలియదున్నడం, జీవన ఎరువులు, జీవ క్రిమి నాసినులు విరివిగా వాడటం వంటి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి, సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవిగౌడ్, రైతులు పాల్గొన్నారు.

## ఆశయంతో ఆడితే విజయం సొంతం

**బనగానపల్లె, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మేమే గెలవాలనే అహంతో కాకుండా ఆశయంతో ఆడితే తప్పక విజయం సొంతమవుతుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. కీ.శే.బిసి బాల తిమ్మారెడ్డి గారి జ్ఞాపకార్థం బనగానపల్లె పట్టణ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షటిల్ టోర్నమెంట్ ముగిసింది. టోర్నమెంట్లో మొత్తం 105 టీములు పాల్గొనగా మూడు రోజులపాటు పోటీలు హోరాహోరీగా జరిగాయి. 50 ప్లస్ , 40 ప్లస్ , ఓపెన్ కేటగిరీలో షటిల్ పోటీలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఆయా విభాగాలకు సంబంధించి ఫైనల్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి బిసి రాజారెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులు, మెమెంటో లను అందజేశారు. టోర్నమెంటుకు 105 టీములు రావడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతో చాకచక్యంగా షటిల్ ఆడుతూ పోటీలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. గెలవాలనే అహంతో కాకుండా ఆశయంతో పోటీపడితే తప్పకుండా విజయం మన సొంతం అవుతుందన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుంది అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్తాఫ్ హుస్సేన్, భానుముక్కల సొసైటీ చైర్మన్ కలాం, డాక్టర్ రాఘవేంద్రరావు, బొబ్బల మద్దిలేటి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మెయిన్ , శంకరయ్య , డాక్టర్ బిచ్చయ్య, సుబ్రహ్మణ్యం, నెహ్రూ స్కూల్ డైరెక్టర్ రవితేజ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు అభివృద్ధి ఆదోని జిల్లా తోనే సాధ్యం



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 23. ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు అభివృద్ధి చెందాలి అంటే ఆదోని జిల్లా తోనే సాధ్యం అని ప్రజానాయకులు, విద్యార్థి నాయకులు అన్నారు. మంగళవారం 14 వ రోజు రిలే నిరహార దీక్షలకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వై ధరణిధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ముందుగా ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో వై ధరణిధర్ రెడ్డి దీక్షలో కూర్చున్న విద్యార్థి, యువజన ప్రజాసంఘాల నాయకులు శేఖర్, కమల గణేష్, సత్యారెడ్డి, ఉదయ్ ,ఆఫ్రిద్, కాజా , మహేంద్ర , రఘు, కృష్ణ , ఎల్లప్ప , బతకన్న లకు పూలమాలలు వేసి ఆదోని జిల్లాకు తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా యువనాయకులు ధరణిధర్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం అయినటువంటి ఆదోని ని జిల్లాగా ప్రకటిస్తే మన ఎమ్మిగనూరు నియోజకవర్గం కూడా అన్ని రకాలుగా ముందంజలో అభివృద్ధి లో ఉంటుందని మనకు కూడా ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయని ఆదోని జిల్లా అయితే మన ఎమ్మిగనూరు కూడా అభివృద్ధి జరుగుతుందని , మరియు కొంతమంది ఎమ్మిగనూరులో భూములు ఉన్నాయని అంటున్నారు కానీ ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగాలేదున్నారు, మన కర్నూలు జిల్లా ఏర్పడినప్పుడు ఆదోని డివిజన్ ఏర్పడిందని అప్పటినుండి ఏదైనా కార్యకలాపాలు మనకు అందుబాటులో ఉన్నాయంటే అది ఆదోని నుండి మనం కొన్ని పనులు చేసుకుంటున్నామని, మన పూర్వీకులు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఎలాంటి అభివృద్ధి ఏ నాయకుడు చేయలేదని కావున ఆదోని సబ్ డివిజన్ గా ఇప్పుడు ఉంది కాబట్టి ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వారు అన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటు అయితే ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు ప్రాంతాలు కూడా ఆదోని జిల్లాతో అభివృద్ధి జరిగి విద్యా, వైద్యం ,సాగు ,తాగునీరు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి అవకాశాలు వస్తాయని కావున ఆదోని జిల్లాకు తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసోపు ,సత్తన్న ,విష్ణు ,అనిల్ రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**నందికొట్కూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** పట్టణంలోని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ కార్యాలయంలో ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు యేసుక్రీస్తు భోధనలు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంభరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శిలు, వీఆర్వోలకు శిక్షణ తరగతులు



**మిడుతూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీలకు సొంతంగా నిధులు సమకూర్చుకొనుట మరియు స్వామిత్ర క్రింద పంచాయితీ కార్యదర్శిలు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శిక్షణకు హాజరయ్యారు. ఆత్మకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి అన్వరా బేగం గ్రామ పంచాయితీలకు సొంతంగా నిధులు సమకూర్చుకొనుటకు శిక్షణలో సలహాలు, సూచనలు ఇచ్చారు. డిప్యూటి ఎంపిడివోలు సంజన్న, సురేష్‌కుమార్, వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శిలు పాల్గొన్నారు.

## మంచి ఆలోచనలతో అద్భుతాలు సృష్టించాలి



**హొలహర్వి, డిసెంబరు 23, ప్రభాతవార్త;** విద్యార్థులు మంచి ఆలోచనలతో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి అద్భుతాలను సృష్టించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మండలకేంద్రమైన హొలహర్వి లోని కస్తూర్బా పాఠశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయినీలను ఆదేశించారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు కష్టపడిగాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ఎస్ఓ పద్మావతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మద్దికెర, డిసెంబరు 23, ప్రభాతవార ;** మండలకేంద్రమైన మద్దికెర నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన హరితను ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో అసాంఘిక కార్య కలాపాలు ఎక్కడైనా జరుగుతుంటే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్ఐ సూచించారు. చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని, బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు సంజీవరావు, చెరువు చంద్రన్న, గద్దర్ నాగరాజు, ఫోటోగ్రాఫర్ రాఘవేంద్ర, గణేష్, దేవేంద్ర, సంజీవరాయుడు పాల్గొన్నారు.

## అమకతాడులో వైభవంగా సుంకులమ్మ జాతర ఉత్సవాలు

**క్రిష్ణగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో సుంకులమ్మ, కర్రెమ్మ దేవర ఉత్సవాలు మంగళవారం రోజు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున 4.45 నిమిషములకు మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి, రూపసరస్వతి, అస్యశ్రీ మాతా సుంకులమ్మదేవి, కర్రెమ్మ దేవతలకు విశేషమైన పూజలు నిర్వహించారు. బోనాలతో అమ్మవారి ప్రసాదంను ఉంచుకొని మేళతాళాలతో తరలించి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి వచ్చి సారె, చీర పసుపు,కుంకుమ సమర్పించిమొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి దర్శించుకున్నారు. వచ్చిన భక్తాదులకు, ఉత్సవకమీటీసభ్యులు, గ్రామపెద్దలు అన్నదానవితరణ కార్యక్రమంను నిర్వహించారు. జాతర సందర్భంగా క్రిష్ణగిరి యస్.ఐ క్రిష్ణమూర్తి తన సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యుత్తు సమస్యల పరిష్కారినికి కరెంటోళ్ళ జనబాట



**వెలుగోడు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకమై కరెంటోళ్ళ జనబాట కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని అందులో భాగంగా సిబ్బందితో కలిసి మంగళవారం వేల్పనూరు గ్రామం పర్యటిం చినట్లు విద్యుత్తు ఏఈ రవీంద్రనాయక్ పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ వారం ప్రతి మంగళ, శుక్రవారాలల్లో నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డుల్లో పరిశీలించి కూలిపోయే స్థితిలో ఉన్న స్థంబాలు, వ్రేలాడే విద్యుత్తు తీగలులను గుర్తించి వాటిని సరిచేసి వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్తు సరఫరా చేయడమే దీని లక్ష్యమన్నారు. అలాగే 11కెవి, ఎల్‌టి వ్యవసాయ విద్యుత్తు లైన్లను కూడా పరిశీలించి సరిచేయడమన్నారు. వినియోగదారులు ఏవైన సమస్యలు ఉంటే ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ కార్యక్రమం గురించి ప్రజలకుఎ వివరిస్తూ, విద్యుత్తు సమస్యలపై టోల్ ఫ్రీ నెంబరు 1912 గురించి ప్రజలకు తెలియజేయడం దాని వలన సత్వర పరిష్కారాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోనిని జిల్లా చేయడంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు



**ఆదోనిలీగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త ;** ఆదోనిని జిల్లా చేయడంలో చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలను 29 జిల్లాలుగా ఏర్పాటు చేసేందుకు సంకల్పించడం మంచి విషయమేనన్నారు. అందులో పోలవరం, మార్కాపురం, మదనపల్లి జిల్లాలు చేస్తుండగా ఆదోనిని మాత్రం జిల్లాగా ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పరిపాలన సులభతరమై అధికారుల పనితీరు మెరుగవుతుందన్నారు. ఆదోని చుట్టుపక్కల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. దీనివల్ల ఉద్యోగ అవకాశలు కూడా పెరుగుతాయన్నారు. ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని గత 38 రోజుల నుంచి దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## వినియోగదారుల హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

**– ఆదోని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్, ఉపాధ్యక్షుడు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్**

**ఆదోనిటౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త;**




వినియోగదారుల హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని ఆదోని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్, ఉపాధ్యక్షుడు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. జాతీయ విని యోగదారుల హక్కుల వారోత్సవం ఈనెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మంగళవారం ఆదోని వినియోగదారుల సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌సీఎం (ఎస్.ఆంతోనీస్) స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ 1986లో వినియోగదారుల చట్టం రూపొందించడం జరిగిందన్నారు. మరలా 2019లో దానికి కొన్ని సవరణలు జరిగాయని, వినియోగదారులు ఎవరైతే డబ్బు పెట్టి వస్తువు గానీ, సేవలు గానీ పొందినట్లయితే వినియోగదారుల చట్టం పరిధిలోకి వస్తారన్నారు. మనం కొన్న వస్తువులు కానీ, సేవలు కానీ లోపాలు ఉంటే జిల్లా లేదా రాష్ట్రీయ లేదా జాతీయ హక్కుల కమిషన్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అందువల్ల వినియోగదారులు తాము కొన్న వస్తువులకు కానీ సేవలకు గానీ తగిన రశీదు పొందాలన్నారు. ఈ విషయాలన్నీ విద్యార్థినీ, విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల పరిరక్షణ సమితి సభ్యులు సురేష్, మెహబూబ్‌బాషా, అమాన్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ప్రసాదరావు, అధ్యక్ష కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్‌గుప్తా, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో స్వామిత్వ సర్వేవనకబడివుంది

**: గ్రామ సచివాలయ సిబ్బంది బయో మెట్రిక్ వేయాలి**
**: ఆత్మకూరు డివిజన్ అభివృద్ధి అధికారి అన్వరాబేగం**



**పగిడ్యాల, డిశంబరు 23, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో స్వామిత్వ సర్వే వెనకబడివుందనీకావున ప్రగతిని సాధించాలనీ ఆత్మకూరు డివిజన్ అభివృద్ధి అధికారి అన్వరాబేగం అన్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం సాయంత్రం డిడిఓ అకస్మికంగా సచివాలయం తనిఖీ చేశారు. అంతనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వాట్సాప్ గవర్నర్ ద్వారా జరిగే ఇంటింటి సర్వే ఈకెవైసి పెండింగ్ చాలా ఉన్నాయనీ త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇంటి పన్నుఈనెల చివరినాటికి 25శాతం కాన్న ఎక్కుశాతం వసూలు చేయాలన్నారు. గ్రామాలలో వనరులను గురి_ంచి గ్రామ పంచాతీలకు ఆధాయం పెంచాలన్నారు. చెత్తనుండి సంపద ఎస్‌డబ్ల్యూపిసి నుండి వర్మీకంపోస్టు చేసి అదాయం పెంచవచ్చన్నారు. స్వామిత్వలో ఇండ్ల కొలతలు చేపట్టడం జరిగిందనీ, పాతకొలతల కన్నా కొత్త కొలతల ద్వారా గ్రామ పంచాయతీలకు అదాయం పెంచుకోవచ్చారు. సచివాలయ సిబ్బంది ఉదయం విదులకు హాజరనప్పుడు సాయంత్రం ఇంటికి వెళ్లేటప్పుడు బయోమెట్రీ హాజరుతప్పని సరిగావేయాలన్నారు. బయోమెట్రిక్ తప్పనిసరిగావేయాలనీ డిడిఓ అన్వరాబేగం అదేశించారు. ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, జీఎస్ డబ్ల్యూఎస్ పర్వేక్షణ అధికారి మన్సూర్, ఎఓ నాగేంద్రకుమార్, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సర్వేర్‌లు, విఆర్‌వోలు పాల్గొన్నారు.

## కోడుమూరు ధర్మపురి ధర్మశాస్త్ర క్షేత్రాన్ని సందర్శించిన సుబుధేంద్ర స్వామిజీ



**కోడుమూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని ధర్మపురి ధర్మశాస్త్ర క్షేత్రమైన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని మంగళవారం రాత్రి మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠాధిపతి శ్రీ సుబుదేంధ్ర తీర్థ శ్రీపాదులు స్వామిజీ సందర్శించారు. ముందుగా స్థానిక శ్రీవాసవీ కన్యాకాపరమేశ్వరీ కళ్యాణ మండపం దగ్గర సుబుధేంద్ర స్వామిజీకి అయ్యప్ప స్వామి భక్త మండలి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవ రథంపైకి స్వామిజీ ఆశీనులై పట్టణ పురవీధుల గుండా ప్రదర్శనగా స్వామి సన్నిధికి ఊరేగింపు సాగింది. అనంతరం స్వామి సన్నిధిలో మఠాధిపతి స్వామిజీ ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తరలొచ్చిన భక్త జనాన్నినుద్దేశించి స్వామిజీ ప్రసంగించారు. కోడుమూరు ధర్మపురి క్షేత్రానికి వచ్చిన స్వామిజీని చూసేందుకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలొచ్చారు. ఈ కార్యక్రమానికి వైసీపీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు బుట్టారేణుకమ్మ,డాక్టర్ సంజీవకుమార్, కంగాటి శ్రీదేవమ్మ,



ఎస్.వి మనోహరమ్మలు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు నలబోలు భాస్కరరెడ్డి,జీతూరి రవికుమార్,కాటగెరి గోపి, ఎ.సీ రఘు, నాగేశ్వరరెడ్డి, ఎం.రాఘవేంద్ర, బండా శ్రీనివాసులు, ధనుంజయ్యస్వామి, సోముడు పాల్గొనా న్నరు.

## పగిడ్యాల మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం



**పగిడ్యాల, డిశంబరు 23, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పగిడ్యాల ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశభవనంతో మంగళ వారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపాటాలకు పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. గ్రామ పంచాయితీలో ఆదాయం వనరులు పెంపొందించడంతోపాటు సాంకేతిక వ్యూహాల రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ కు సంబంధించిన ఓఎస్ఆర్, స్వామిత్వపై ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్‌రహీం శిక్షణ ఇచ్చారు. జిఎస్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షణ అధికారి మన్సూర్, ఎఓ నాగేంద్రకుమార్, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సర్వేలు, విఆర్ఓలు, డిజిటల్ అసిస్టెంట్‌లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీవీకి మంత్రి పదవి ఇవ్వాలి

**– సహకార సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు**



**గోనెగండ్ల, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డికి వచ్చే మం త్రి వర్గ విస్తరణలో సీఎం చంద్రబాబు నాయుడు,టీడీపీ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ మంత్రి పదవి ఇవ్వాలని గోనెగండ్ల సహకారం సంఘం అధ్య క్షుడు రామాంజినేయులు, టీడీపీ నాయకులు ఎన్‌వీ బాబునాయుడు, అడ్వకేట్ వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం గోనెగండ్ల సహకార సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేందుతుందన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీవీకి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. జిల్లాలో టీడీపీ నాయకులందరిని ఏకతాటిపై తీసుకురాగల నాయకుడు ఒక్క బీవీ జయనాగేశ్వరరెడ్డి మాత్రమే అని వారన్నారు. ఎమ్మిగ నూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం

**– టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడిగా ముల్లా మోయిన్ నియామకం**



**హొళగుంద, డిసెంబరు 23, ప్రభాతవార్త ;** టీడీపీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడిగా ముల్లా మోయిన్ పేర్కొన్నారు. టీడీపీ హొళగుంద మండల మైనార్టీ అధ్యక్షుడిగా యువ నాయకుడు ముల్లా మోయిన్ నియమితులయ్యారు. టీడీపీ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడే యువ నాయకుడికి తగిన గౌరవం దక్కింది. టీడీపీ యువ నాయకుడు ముల్లా మోయిన్ సీబీఎన్ ఆర్మీలో చురుగ్గా పనిచేస్తూ 2014 నుంచి టీడీపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ టీడీపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేశడు. ప్రజలు, పార్టీ నాయకుల మన్ననలు పొందాడు. టీడీపీ పార్టీలో యువ నాయకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువ నాయకుడు ముల్లా మోయిన్ టీడీపీ పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి చేసిన కృషి, సేవలను గుర్తించి మండల మైనార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, మండల టీడీపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఐ జయప్పను మర్యాదపూర్వకంగా..



**రుద్రవరం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ జయప్పను దళిత సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బుట్టి ఉశేన్ గుర్రప్ప, జిల్లా ప్రధాన కార్యదరి శ మల్లేపోగు నరసింహులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐని శాలువతో సన్మానించి స్వీట్ బాక్సును అందజేశామన్నారు. అలాగే మండలంలో శాంతిభద్రతల పట్ల ఎటువంటి వారినైనా ఉపేక్షించరాదని వారు కోరారు. వీటికి స్పందిస్తు ఎస్ఐ జయప్ప ప్రజల శాంతిభద్రతల పట్ల రాజీపడబోమని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ఉపేక్షిచేంది లేదని అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## సిపిఐ శత జయంతి ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయండి



**ఆలూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త:** సిపిఐ పాఋ్ట 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు సంధర్భంగా స్తానిక సిద్దేశ్వర కాలనీలోని సిపిఐ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షతన వ్యవసాయకార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూపేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మద్దిలేటి శెట్టి, భూపేష్ మాట్లాఉతు 1925 డిసెంబర్ 26న కాన్పూరులో అవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, దున్నిన వానిదే భూమి అనే నినాదంతో పదల బడుగు బలహీన వర్గాల హాక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసిందని ఆయన తెలిపారు. ఈ నెల 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను జనవరి 18న ఖమ్మం నగరంలో లక్షలాది కార్యకర్తలతో జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, రంగన్న, ఈరన్న, ఉలిగప్ప, అనుమక్కచ, తులసమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

## 30 వ పాదయాత్ర గా తిరుపతికి బి.వెంకటేశ్వర్లు



**మిడుతూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరు గ్రామం నుండి 30 వ సారి గోవింద మాల ధరించి మండల దీక్ష అనంతరం ఇరిముడితో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి దేవస్థానం నుండి గురుస్వామి బి.వెంకటేశ్వర్లు కాషాయ జెండాను చేతపట్టి గోవింధ నామస్మరణతో తిరుమలకు పాద యాత్రగా బయలుదేరాడు. ఆయన మాట్లాడుతు తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి వారి వైకుంఠ ద్వార దర్శనార్థం తిరుమలకు 350 కిలో మీటర్ల దూరం పది రోజులలో అక్కడికి చేరుకొని ఈ నెల 31న వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనం చేసుకుంటామని ఆయన తెలిపారు. గత 29 ఏళ్ళ క్రితం ఒక్కడినే పసుపు రంగుతో స్వామివారి మాలధరించి ప్రారంభించగా నేడు వందలాది మంది స్వామివారి మాల ధరిస్తున్నారని ప్రతి ఏడాధి మిడుతూరు నుండి దాదాపు 400 మంది స్వాములు గోవింద నామస్మరణతో పాదయాత్రగా వెళ్ళి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారన్నారు, శ్రీవేంకటేశ్వరస్వామి పాదయా త్రతో మోక్షప్రాప్తికి చేరుకొందురని పూర్వము తిరుపతి కొండకు పాదయాత్ర చేస్తే వెయ్యి మందికి అన్నదానం చేసినంత పుణ్యమని ప్రాచీన గ్రంథం ద్వారా మనకు వెలువడుచున్నదని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది మార్చిలో శ్రీవేంకటేశ్వరస్వామి మాలను ధరించడం జరుగుతుందని మండలం అనంతరం ఇరుముడితో పాదయాత్రగా స్వామివారి దర్శనానికి తిరుమలకు వెళ్ళడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ముగిసిన సీజ్ అయిన వాహనాల వేలం

**నందికొట్కూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో వివిధ కేసులలో సీజ్ అయిన ద్విచక్ర వాహనాలను మంగళవారం ఉదయం వేలాలు నిర్వహించారు. మొత్తం 9 వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.90 వేలు కాగా వేలంలో రూ. 1.01.300 పాడగా జియస్టీతో రూ.1.19.534 వసూలు అయినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జఫ్రుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులకు పెన్సన్ 50 శాతం సబ్సిడి రుణాలు



**ఆస్పరి,డిసెంబరు 23,ప్రభాతవార్త:** గొర్రెల కాపరులకు పెన్షన్ 50శాతం సబ్సిడి రుణాలు ఇవ్వాలని అమరావతిలో కమ్యూనిటి భవనం ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం విజయవాడలోని బీసీ భవన్ నందు కురబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ బోర్డు సమావేశం కార్పోరేషన్ చైర్మన్ మన్వి దేవేంద్రప్ప అధ్యక్షతన జరిగింది. కురుబ సమాజ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పలు ముఖ్యమైన అంశాలపై చర్చించామన్నారు. గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే 50 శాతం సబ్సిడితో రుణాలు అంధించాలని ప్రతిపాధించారు. అమరావతిలో కురుబ కులానికి ప్రత్యేక కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని, కురుబ కులానికి కేటాయించిన స్థలాలలో భవనాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. బీరప్పగుడి అర్చకులకు గొరవయ్యలకు గౌరవ వేతనం ఇవ్వాలని, కోరారు. బీసీ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ భీమాశంకర్ వినతి పత్రం అందజేశారు.

## 104 ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 104 ఎంయంయు ఎంప్లాయిస్ యూనియన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు మాస్‌లీవ్ పెట్టుకొని నిరసనలు చేశారు. బైరం ప్రశాంత్ మాట్లాడుతూ భవ్య యజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఎన్నిమార్లు యాజమాన్యాన్ని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరినా ఫలితం లేదన్నారు. మా ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని పరిష్కారం కానీ పక్షంలో అందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరి ష్కారానికి కృషిచేస్తానని ఆమె తెలిపారు. ఆళ్లగడ్డ తాలూకలోని 104 ఉదో ్యగులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

**నంద్యాల, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధిః**



సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత ్సవంగా ప్రకటించాలని ఎస్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయులు, చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్‌ల జయతి వారోత్సవాలు జనవరి 3 నుండి 10వ తేది వరకు జరిగే వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎన్‌యస్‌యుఐ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఫాతిమల జయంతి వారతో ్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో కళాశాలల్లో సావిత్రిబాయి పూలే ఫాతిమా సేవకుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని, సావిత్రిబాయి పూలే పేరుమీద స్కాలర్‌షిప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య పుకార్లకు శాశ్వత విరామం కావాలి..!

## : దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదు.. బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నాపై పార్టీ మారుతున్నారని బీజేపీ, జనసేనలో చేరుతున్నారు అనే అసత్య పుకార్లు, తప్పుడు ప్రచారాలు కావాలని పునరావృతంగా ప్రచారం చేయబడుతున్నాయి. అసత్య పుకార్లకు శాశ్వత విరామం కావాలని, దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదని.. కర్నూలు జిల్లా పార్లమెంటు సభ్యురాలు, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మా పార్టీ పట్ల, నా పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజల విశ్వాసం, కార్యకర్తల అండ, నాయకుల ప్రేమను చూసి ఓర్వలేక, కొంతమంది స్వార్థ రాజకీయ శక్తులు, రాజకీయంగా దిగజారిన వ్యక్తులు ఈ నీచమైన దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారు. ప్రజలు ఈ కుట్రలను స్పష్టంగా గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. నేను పూర్తిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకురాలినని, సామాజిక న్యాయం, సంక్షేమ పాలన, బలహీన వర్గాల సాధికారత అనే పార్టీ మూల సిద్ధాంతాలే నా రాజకీయ జీవనానికి దారిదీపాలన్నారు. ఈ సిద్ధాంతాలను జీవితాంతం అనుసరిస్తూ ముందుకు సాగడమే నా స్పష్టమైన సంకల్పం. మా పార్టీ సిద్ధాంతాలే నా సిద్ధాంతాలు, మా అధినేత ఆలోచనలే నా రాజకీయ దారిదీపం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నిర్మాణకర్త, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాపై పెట్టుకున్న అపార విశ్వాసమే నా రాజకీయ జీవితానికి బలమన్నారు. అదే విశ్వాసంతోనే గతంలో పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించి, రాష్ట్రవ్యాప్తంగా అనేక కీలక కార్యక్రమాల్లో బాధ్యతలు అప్పగించారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేసే అవకాశం ఇచ్చి, నా పనితీరు, నిబద్ధతపై సంతృప్తి చెంది ప్రస్తుతం కర్నూలు పార్లమెంట్ సమన్వయ కర్తగా నియమించారు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న



మా పార్టీ కార్యాలయం యథావిధిగా ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉంది. ఈ సందర్భంగా అసత్య పుకార్లు పుట్టించి, కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్న వారికి ఒకటే సూటిగా హెచ్చరిస్తున్నాను రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలి వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు కొనసాగిస్తే, వాటిని సహించేది లేదు. మీరు దీన్ని వార్నింగ్‌గా, అభ్యర్థనగా లేదా వాస్తవాల హెచ్చరికగా తీసుకోండి.. మీ ఇష్టం. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ అధినేత నీలకంఠ, ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యువజన విభాగపు అధ్యక్షులు డి.నజీర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ అరోగ్యం అందించే అరోగ్యశాఖకే.. అనారోగ్యం..!

## : కార్యాలయం పెచ్చులూడి ఉద్యోగికి గాయాలు.. తప్పిన పెను ప్రమాదము




**నంద్యాల, డిశంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి :** అందరికి అరోగ్యము అందిస్తున్నాము ఎవరు అదౌర్య పడవద్దు అంటు ప్రతి ప్రభుత్వం గొప్ప గొప్ప ప్రకటనలు చెబుతుంది. అన్ని కోట్లు ఇన్ని కోట్టు ఖర్చు చేసి అసుపత్రులు కట్టిస్తున్నామని ఉత్తర కుమారుని ప్రగల్బాలు పలికే ప్రతి ప్రభుత్వం అందరికి అరోగ్యము అందించే అరోగ్యశాఖ భవనమునకే అనారోగ్యము వచ్చి ఏకంగా పైకప్పు పెచ్చులూడి ఉద్యోగి గాయపడిన సంఘటన నంద్యాల డియంహెచ్‌ఓ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలలోకి వెల్లితే నంద్యాల జిల్లా ఏరియా అసుపత్రిలో ఒక బాగములో జిల్లా వైద్యాదికారి కార్యాలయం కొనసాగుతుంది. కొత్త జిల్లాలు ఏర్పడి ఏకంగా దాదాపు 7సంవత్సరాలు అయింది. కాని పాత భవనాలకే పరిమితము అయింది. అందులో బాగంగా చాలా కాలంనుండి నంద్యాల డియం హెచ్‌ఓ కార్యాలయం శిథిలావస్థకు చేరుకున్న అందులోనే వైద్యఅరోగ్యశాఖ అదికారి కార్యాలయం కొనసాగిస్తున్నారు. అక్కడే అ శాఖకు సంబందించిన అందరూ ఉద్యోగులు పని చేస్తున్నారు. అందులో బాగంగా మంగళవారము మద్యహ్నాము ఉన్నటుండి కార్యాలయం పై బాగము నుండి పెచ్చులూడి పడటముతో అందులో విదులు నిర్వహిస్తున్న లక్ష్మినారాయణ అనే ఉద్యోగి తలపై పడ్డాయి, దీనితో అతని తలకు బలమైన గాయాలు కావడముతో హుటా హుటిన అసుపత్రికి



తరలించి వైద్యము అందిస్తున్నారు. అతనికి 4నుండి 6కుట్లు దాకా పడినట్లు సమాచారము. అయితే ఎవరైన చూస్తేబాగోదని వెంటనే పెచ్చులూడిన స్థానములో తాత్కాలికంగా పూడ్చుతున్నట్లు కూడా సమాచారం మొత్తం మీద అందరికి అరోగ్యం అందించే అరోగ్యశాఖ కార్యాలయము అనారోగ్యముతో బాదపడుతుందని చెప్పాలి.



# 104 ఎం.ఎం.యు. ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదు



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ 104 ఎం.ఎం.యు. ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కర్నూలు లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్సిపి నేత ఎస్.వి. మోహన్ రెడ్డి పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్మికులకు, ఉద్యోగులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టంగా తెలిపారు. ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందిస్తున్న 104 ఎం.ఎం.యు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. ఉద్యోగులకు తగ్గించిన వేతనాలు వెంటనే పునరుద్ధరించాలి, బకాయి వేతనాలను చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పి. ఎఫ్, ఇ.యస్.ఐ. వంటి చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం వైఎస్ఆర్సిపి ఎప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో 104 ఏం.ఏం.యు. ఉద్యోగులు, యూనియన్ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు.

# గౌరుచరితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**పాములపాడు, డిసెంబరు 23, ప్రభాతవార్తః** టీడీపీ అదిష్టానం నంద్యాల టీడీపీ నూతన అధ్యక్షులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని నియమించిన సందర ్భంగా గౌరు చరితారెడ్డిని, గౌరు వెంకటరెడ్డిని పాములపాడు మండల టీడీపీ నాయకులు నీటిసంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, సొసైటి చైర్మన్లు గోవిందు, జనార్థన్‌రెడ్డి, మండల నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, పూసల కృష్ణయ్య,సురేష్, రాజశేఖర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే గిత్తా

**నందికొట్కూరు,డిసెంబరు 23,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన రూ.7,37,713 ల చెక్కులను లబ్దిదారులకు మంగళవారం నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అందజేశారు. కోనేటమ్మపల్లి గ్రామానికి చెందిన ఏసురాజుకు రూ.లక్ష రూపాయలు, దామగట్ల గ్రామానికి చెందిన బాసుమియ్యకు రూ.72,713,కొణిదేల గ్రామానికి చెందిన కొంగ మూర్తికి రూ.2,01,000, పగిద్యాల గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లుకు రూ.4 లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించిన దేవదాయశాఖ కమిషనర్

**శ్రీశైలం ప్రాజెక్ట్ డిసెంబర్ 23, ప్రభాతవార్త :** క్షేత్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కే.రామచంద్ర మోహన్ అన్నారు. మంగళవారం నాడు పరిపాలన కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో అన్ని విభాగాలు అధిపతులు మరియు పర్యవేక్షకులతో దేవస్థానం పరిపాలన అంశాలపై క్షేత్రస్థా యిలో సమీక్షించారు. శ్రీశైల క్షేత్రంలో రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు సదుపాయల కల్పనకై చేపట్టవలసిన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. సామాన్య భక్తుడికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఆలయ నిర్వహణ ఉండాలన్నారు. క్షేత్రానికి విచ్చేసే ప్రతీ భక్తుడు సంపూర్ణంగా తన యాత్ర ఫలవంతమైందనే తృప్తి కల్పించాల్సిన బాధ్యత దేవస్థానం సిబ్బంది, అధికారులపై ఉందన్నారు. భక్తుల మనోభావాలను, వారి విశ్వాసాలను గౌరవిస్తుండాలన్నారు. అదేవిధంగా



ఇటీవల పూర్తయిన పనులు, ప్రస్తుతం చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక క్యూ కాంప్లెక్సు నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మూడు మాసాల లోగా నిర్మాణ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోవు 30 సంవత్సరాలలో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని శాశ్వత క్యూ కాంప్లెక్సు నిర్మాణ ప్రణాళిక ఉండాలన్నారు. ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో విచ్చేసే శివదీక్షా భక్తుల సౌకర్యార్థం శివదీక్షా శిబిరాలలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రధానాలయంలోని ప్రాచీన కట్టడాలను పరిశీలించారు. ఆలయంలోని నందిమండపం, వృద్ధమల్లికార్జునస్వామి ఆలయ ముఖమండపం, అమ్మవారి ఆలయ ప్రవేశద్వారమండపం పరిశీలించారు. అవసరమైతే వీటికి తగు మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలగకుండా ఈ మరమ్మతులు ఉండాలన్నారు. అమ్మవారి ఆలయం లో ఉత్తరం వైపునా నిర్మించతలపెట్టిన ప్రాకార మండపం పనులు త్వరితంగా పూర్తి చేయాలన్నారు. ఆలయ మహాద్వారం ముందు ప్రస్తుతం ఉన్న రేకుల పైకప్పుస్థానంలో రాతి మండప నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన మరియు సమీక్షలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు జి.వి.ఆర్. శేఖర్, దేవదాయశాఖ స్థపతి పి. పరమేశ్వరప్ప, దేవదాయ శాఖ శిల్పవిభాగపు సలహాదారు ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# 50 సార్లు రక్తదానం చేసిన కానిస్టేబుల్ అభినందించిన.. జిల్లా ఎస్పీ

**కర్నూలు డిసెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చిన్న సుంకన్న 50 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడంతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం అభినందించారు. శాలువ , పూల మాలతో సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ , సేవాభావంతో రక్తదానం



చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ కొనియాడారు. 2011 బ్యాచ్ కు చెందిన పోలీసు కానిస్టేబుల్. స్వస్థలం కర్నూలు , బుధవారపేట . ఈయన కర్నూలు జిల్లాతో పాటు పక్క జిల్లాల నుండి ఎవరైనా అత్యవసర సమయములలో పోలీసులకు ,ప్రజలకు, గర్భవతులకు వివిధ సమస్యలతో హాస్పిటల్స్ చేరిన వారికి వెంటనే స్పందించి రక్తదానం చేయడమే కాక అనేక మందిని రక్తదాతలుగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు ఉన్నారు

# నీనెక్కడున్నా .. గుండ్రేవులను సాధించడమే లక్ష్యం

**– డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**

**కోడుమూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త ః** నీనెక్కడున్నా .. గుండ్రేవుల ప్రాజెక్టును సాధించడమే తన ఏకైక లక్ష్యమని మాజీ కేంద్ర మంత్రి,డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అనా న్నరు. మంగళవారం పట్టణంలోని ధర్మపురి ధర్మశాస్త్ర క్షేత్రమైన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో కోట్ల ప్రత్యేక పూజలు గావించారు. ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి భక్త మండలి సభ్యులు కోట్లకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పరిధిలో జమ్మిచెట్టును ప్రతిష్టించి ప్రత్యేక పూజలు గావించారు. ఆ తరువాత జరిగిన సమావేశంలో కోట్ల ప్రసంగించారు. కోడుమూరు నియోజకవర్గంలో అధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవినం సాగిస్తున్నారన్నారు. నీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. అందుకే ఈ ప్రాంతంలో ఇటు తాగు, అటు సాగు నీటి ఎద్దడిని శాస్వతంగా నివారించాలంటే గుండ్రేవుల ప్రాజెక్టును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ ప్రాజెకు ్ట నిర్మాణం సాధించడమే తమ లక్ష్యమన్నారు. ఎవరి మతాలు ఎవరికున్నా .. అందరు కలిసి ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కోడుమూరులో గత నాల్గేళ్ల కిందట నిర్మాణ పనులు తలపెట్టిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి స్థాయికి చేరుకున్నాయన్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చీల నిర్మాణాలకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. తన గ్రామమైన లద్దగిరి గ్రామంలో అన్ని మతాల వారికున్న దేవాలయాలు, మసీదులు,చర్చీల నిర్మాణాలకు తన సహకారం



అందించానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సినియర్ నాయకులు కె.హేమాద్రిరెడ్డి ,కె.మధు సూదన్‌రెడ్డి, కె.యి రాంబాబు,సి.బి లత,విశ్వజిత్తు పరమేశ్వర రెడ్డి,శ్రీనివాసరెడి ్డ, ధర్మపురి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటి నిర్వాహకులు నల్లబోలు భాస్కరరెడ్డి,జీతూరి రవికుమార్,కటెగారి గోపి,రాఘవేంద్ర,జె.కె కిరణ్, ధనుంజయ్య,బండ శ్రీను, సోముడు, యుగంధర్, గణప్ప శ్రీను, ఎల్లయ్యశెట్టి,ఎ.సి రఘు,నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0 పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నాటు సారాయి తయారీ లేదా అమ్మకాలను పూర్తిగా మానివేసిన వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే లక్ష్యంతో, గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ ఏ. సిరి ఆదేశాల మేరకు నేడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో నవోదయం 2.0 కార్యక్రమంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో సారాయి తయారీని మానివేసి ప్రత్యామ్నాయ జీవనోపాధి కోసం ముందుకు వచ్చిన 246 మంది పాత నేరస్తులకు అర్హతగల రుణాలు, సబ్సిడీ రుణాలు, అలాగే అవసరమైన నైపుణ్య శిక్షణ అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే నాటు



సారాయి తయారీకి దూరంగా ఉన్న బంగారు పేటకు చెందిన పదిమందికి రూ.20 లక్షల రుణం మంజూరు చేయబడిన నేపథ్యంలో, మిగతా నేరస్తులు కూడా ఈ మార్పు దిశగా ముందుకు రావాలని అధికారాలు ప్రోత్సహించారు. ఈ సమన్వయ సమావేశం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీ ఎం. సుధీర్ బాబు, మెప్మా పీడీ శ్రీనివాసులు, డీఆర్డీఏ పీడీ వెంకట రమణరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీమతి తులసీదేవి, ఎస్టీ కార్పొరేషన్ ఈడీలు జాకీర్ హుస్సేన్, సురేష్, అలాగే ఏఈఎస్‌లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్, సువర్ణలత, లలితాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నాటు సారాయి నిర్మూలనతో పాటు బాధిత కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# పోటీ ప్రపంచములోఉద్యోగం తలుపు తట్టితే వదలుకోవద్దు




**నంద్యాల, డిశంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి** ఉన్నత చదవులు చదవి పట్టాలు చేతపట్టుకుని నిరుద్యోగులుగా ఉంటు కన్న వారికి బారముగా ఉండటము కంటే ఏదో ఒక ఉద్యోగము తలుపు తట్టితే దానిని వదలుకోవద్దని న్యాయ,ముస్లింమైనార్టి శాఖ మంత్రి కుమారుడు యన్‌యండి ఫయాజ్ చెప్పారు. మంగళవారము స్థాక నేషనల్ డిగ్రీ కాలేజి నందు నైపుణ్య అబివృద్ధి



సంస్థ నంద్యాల జిల్లా అద్వర్యంలోనిర్వహించిన మెగా జాబ్ మేళాకు తెలుగు దేశం పార్టి యువనాయకుడు మంత్రి కుమారుడైన యన్‌యండి ఫయాజ్ జాబ్ మేళను లాంచనంగాప్రారంబించారు. ఈకార్యక్రమంలో నేషనల్ విద్యాసంస్థల అదినేత డిక్టరు ఇంతియాఅహమ్మద్ కమీషనరు బండిశేషయ్యా పాల్గొన్నారు. ఈసందర్బముగా ఫయాజ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచములో ఉద్యగ అవకాశాలు తలుపు తట్టినప్పడు వాటిని వదులుకోవద్దని నిరుద్యోగ యువతకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో అంద్రప్రదేశ్ నైపుణ్యాబివృద్ధి సంస్థ అద్వర్యంలో ఒకే వేదికపైన ఇన్ని బహుళ జాతి కంపెనీలను తీసుకురావడము అబినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో స్కిల్ డెవల్‌మెంటు అఫీసరు శ్రీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య



**బండిఆత్మకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండల పరిధిలోని ఏ కోడూరు గ్రామానికి చెందిన దేరెడ్డి ఆశోక్‌కుమార్‌రెడ్డి (38) అనే కౌలు రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఏ కోడూరు గ్రామానికి చెందిన మృతుడు ఆశోక్ కుమార్‌రెడ్డి తనకున్న ఐదు ఎకరాలతో పాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవాడు కానీ రెండు సంవత ్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలతో పంటల దిగుబడి తగ్గిపోయి తెచ్చిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యచేసుకున్నారు. కేవలం పంట నష్టం జరిగి అప్పులు తీర్చలేకనే తన కుమారుడు ఆత్మహత్యచేసుకున్నాడని తల్లి రామేశ్వరమ్మ తెలిపారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు.

# ఆకస్మీకంగా తనిఖీ చేసిన ఆర్జెడీ శ్యాముల్

**– మధ్యాహ్న భోజనంపై సంతృప్తి వ్యక్త పరిచిన ఆర్జేడీ**

**వెలుగోడు,డిసెంబరు23,ప్రభాతవార్త** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆర్జేడీ శ్యాముల్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మొయినుద్దీన్ అడిగి తెలుసుకొని, రికార్డులను అయన పరిశీలించారు. పదవ తరగతి వంద రోజు కార్యక్రమంపై ఏవిధంగా నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. వంద రోజు ప్రణాళిక బద్దంగా సమర్థవంతంగా నిర్వహించాలని, దాని సంబందించిన దిశ నిర్దేశాలను ఉపాధ్యాయలకు అయన వివరించారు. పాఠశాలలో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తయారు చేయాల్సిన భాద్యత ఉపాధ్యాయులదేనన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ ్న భోజన వంటశాలను, భోజనాన్ని అయన స్వయంగా తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయన వెంట జిల్లా ఉపవిద్యాధికారులు శంకర్‌ప్రసాద్, వెంకటరామిరెడ్డి, మండల విద్యాధికారులు బ్రహ్మం నాయక్, నాగబ్రాహ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డగ్స్ వద్దు బ్రో...మాదకద్రవ్యాలతో భవిషత్ నాశనం : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**పందికొట్కూరు,డిసెంబరు 23, ప్రభాతవార్త:** డ్రగ్స్ వద్దు బ్రో..మావక ద్రవ్యాలతో భవిషత్ నాశనం అవుతుందని వాటికి దూరంగా ఉండాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్, పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం, ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల అలవాటుతో భవిషత్ నాశనం అవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని స్తానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి నుంచి పటేల్ సెంటర్ వరకు విభాగం విద్యార్థులతో కలిసి డ్రగ్స్ ఉమెన్ ట్రాఫికింగ్ అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. మత్తులేని నవ భారతం..మనందరి లక్ష్యం, డ్రగ్స్ వద్దు బ్రో అంటు నినాదాలు చేస్తు ర్యాలీ సాగింది. పటేల్ సెంటర్లో జరిగిన మానవహారంలో ఎమ్మెల్యే మాట్లాడుతు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే




కూటమి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం లీగల్ డ్రగ్స్ కి టీమ్ ఏర్పాటు చేసి డ్రక్స్‌కు సంభంధించిన సమాచారం లేదా ఫిర్యాదులు ఉన్నట్లు అయితే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972కు తెలుపాలని, డ్రగ్స్ నిర్మూలనకు ఏపి ప్రభుత్వం యుద్ధ భేరి మ్రోగించిందని, ఈ పోరాటంలో ప్రభుత్వం.. ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం డియస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతు మాదక ద్రవ్యాల రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,మాదక ద్రవ్యాల వినియోగానికి పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష విధించదగిన నేరమని, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ లా ఆఫ్ 1997ఎస్.10(డి)ఎస్30 కింద కేసులు నమోదు అవుతాయని డియస్పీ తెలిపారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఓబులేషు, మణికంఠ, కళాశాల ప్రిన్సిపాల్ రఘురాచార్యులు, అధ్యాపకులు, మెడికల్ షాప్ యజమానులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.